RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 02 పేజీలు: 12 శుక్రవారం13 జూన్2025

## మస్క్ మాస్టర్ స్ట్రోక్..

### ఒక్క 'సారీ' పోస్ట్‌తో రాత్రికి రాత్రే రూ. 1600 కోట్ల లాభం!



మన సాక్షి గొంతుక డెస్క్ కేవలం ఒక్క 'సారీ' పోస్ట్‌తో ట్రంప్‌తో సయోధ్యకు సిద్ధమవడమే కాకుండా.. ఈ ఒక్క మాటతోనే ఆయన సంపద కూడా అమాంతం పెరిగింది. మస్క్ ఈ పోస్ట్ చేసిన తర్వాత ఆయన నికర సంపద.. ఏకంగా 191 మిలియన్ డాలర్లు పెరిగింది. అంటే ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 1600 కోట్లకు పైమాటే. ఇది మస్క్ వ్యాపార చతురతకు, మార్కెట్‌పై ఆయన మాటల ప్రభావానికి నిదర్శనం అని అర్థమవుతోంది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున మస్క్ తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. "అమెరికా అధ్యక్షుడిపై పెట్టిన నా కొన్ని పోస్టులపై చింతిస్తున్నా. అవి చాలా దూరం వెళ్లాయి" అని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఆశ్చర్యకరంగా, ట్రంప్ కూడా మస్క్ క్షమాపణలను అంగీకరించినట్లు వైట్‌హౌస్ ధ్రువీకరించింది.

## ఢిల్లీ లో 52 డిగ్రీల ఎండ

మన సాక్షి గొంతుక డెస్క్ దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.





## తెలంగాణ గద్దర్ అవార్డ్స్

మన సాక్షి గొంతుక డెస్క్ గత కొన్ని ఏళ్లుగా ఆగిపోయిన నంది అవార్డులను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ పేరిట ఇస్తామని ప్రకటించారు. ఇటీవలే 2024 సంవత్సరానికి గాను గద్దర్ అవార్డులను ప్రకటించారు. దిల్ రాజు మాట్లాడుతూ.. 14 ఏళ్ళ తర్వాత జరగబోతున్న అవార్డుల వేడుకను ప్రభుత్వంతో పాటు సినీ పరిశ్రమ కూడా అందరూ విజయవంతం చేయాలి. 2024 సినిమాలకు గద్దర్ అవార్డులు ప్రకటించాము. అలాగే 2014 నుంచి 2023 వరకు ఏడాదికి మూడు చొప్పున బెస్ట్ సినిమాలు కూడా ప్రకటించాము. ఈ నేపథ్యంలో పదేళ్లలో అనౌన్స్ చేసిన బెస్ట్ సినిమాలకు నాలుగు అవార్డులు ఇవ్వబోతున్నాము. ప్రతి సినిమా నుంచి హీరో, హీరోయిన్, డైరెక్టర్, నిర్మాతలకు అవార్డులు అందివ్వనున్నాము. ఇలా ఉత్తమ చిత్రాలకు నలుగురికి అవార్డులు ఇవ్వడం ఇదే మొదటిసారి అని తెలిపారు.

## స్టాక్ మార్కెట్లు భారీ పతనం

మన సాక్షి గొంతుక డెస్క్ స్టాక్ మార్కెట్లు గురువారం పతనమయ్యాయి. నిఫ్టీ 50 ఎఫ్ అండ్ ఓ వారాంతపు గడువు ముగియడం, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరగడం, చమురు ధరలు పెరగడం, ట్రంప్ వాణిజ్య ఒప్పందం గడువు సమీపించడం వంటి అంతర్జాతీయ సంకేతాల మధ్య భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు భారీగా నష్టపోయాయి.



## జగన్ నమ్మకం, చంద్రబాబు మోసం



మన సాక్షి గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనంతా విధ్వంసమేనని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల పుస్తకాన్ని ఆవిష్కరించారు. జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం' అనే పేరుతో పుస్తకం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

మన సాక్షి గొంతుక డెస్క్ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతో ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రెండు రోజులపాటు తెలంగాణలో మెరుపులు, ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

## కూలిన ఎయిరిండియా ఫ్లైట్...

### విమానంలో మాజీ సీఎం...



మన సాక్షి గొంతుక డెస్క్ అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలింది. దీంతో ఒక్కసారి భారీ శబ్దం, మంటల నుంచి దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ప్రమాదం జరిగిన స్థలంలో భయానక పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు ఎమర్జెన్సీ బృందాలు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను, పొగను అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. మరోవైపు ఘటన స్థలానికి అంబులెన్స్‌లు కూడా చేరుకున్నాయి. ఈ విమానంలో మొత్తం 242 మంది ఉండగా... వారిలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. అయితే విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇక, అహ్మదాబాద్-లండన్ గాట్విక్‌ను వెళ్తున్న విమానం ఏఐ171 ప్రమాదానికి గురైందని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.




## వాట్సాప్‌కు పోటీగా ఎక్స్ చాట్

మన సాక్షి గొంతుక డెస్క్ టెక్నాలజీ ప్రపంచంలో మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నారు బిజినెస్ మ్యాన్ ఎలాన్ మస్క్. తన ఎక్స్ ప్లాట్ఫామ్లో కొత్త మెసేజింగ్ ఫీచర్ ఎక్స్ చాట్ యాప్ ని ప్రారంభిస్తున్నారు. కొత్త చాటింగ్ విధానం ద్వారా వినియోగదారులు మరింత ఎక్కువ ప్రైవసీతో పాటు డేటా సెక్యూరిటీ, చాలా సులభమైన ఇంటర్ఫేస్ను పొందనున్నారు. ఏది పోటీ కి వచ్చిన వాట్సాప్‌నుఢీకొట్టడం కష్టంఅనివినియోగాదారులుఅనుకుంటున్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# నిరుపేదల ఇంటి కల నెరవేరింది

### ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది అని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగాం నియోజకవర్గం, బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో బాగం గా సాల్వాపూర్ గ్రామానికి చెందిన వరిమడ్ల చంద్రయ్యా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావటం తో వారి గృహప్రవేశ కార్యక్రమం లో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి .ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలతో మరియు శంకుస్థాపన లతో పట్టణాల్లో, గ్రామాల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చారనిఅన్నారు.అనంతరం గ్రామం లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ గ్రామ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని వెంకట్ గౌడ్, హరిబాబు, మసూద్, గుర్రపు బాలరాజు, గిద్దల రమేష్, జ్యోతి భాస్కర్,అంబాల ఆగయ్య గౌడ్, జంగిలి స్వామి, వేముల వెంకట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ ఉచిత విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలి

జూన్ 12 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో నివసిస్తున్న నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి అని క్షౌర వృత్తి దారుల యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెజిడెంట్ వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా అత్మకూర్ మండలంలో శు భాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద నాయి బ్రాహ్మణులంత కలిసి జూన్ 17న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది,అనంతరం మాట్లాడుతూ జీవో నెంబర్ రెండు ప్రకారం నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సుమారు 40.వేల పైన క్షౌర వృత్తి దారుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు ఈ పథకానికి సంవత్సర కాలం నుండి ప్రభుత్వం సకాలంలో పెండింగ్ బిల్లులు సబ్సిడీ విద్యుత్ శాఖకు చెల్లించకపోవడం వలన అట్టి పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో విద్యుత్ అధికారులు వృత్తిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు,బిల్లు కట్టాలని లేనియెడల కనెక్షన్ తొలగిస్తామని బెదిరిస్తున్నారు,కావున వెంటనే సంవత్సర కాలం నుండి పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదేవిధంగా కరెంటు వల్ల వేధింపులు ఆపాలని మోడ్రన్ సెలూన్ల ఏర్పాటు చేయాలని వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి నాయి బ్రాహ్మణునికి వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజీవ్ యువ పథకాలను నాయి బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య,రాచమల్ల కృష్ణ,బండి నరేష్,ఆత్మకూర్ టౌన్ అధ్యక్షుడు రాచమల్ల బలరాం ,రాచమల్ల జగన్,రాచమల్ల నర్సింహ,రాచమల్ల రవి, ఎపురి బుగ్గ రాములు,తదితరులు పాల్గొన్నారు.




## కెపిహెచ్ బి లో కోట్లు పలికిన భూముల ధరలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 12 హైదరాబాద్ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ లో భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డ్ నిర్వహించిన వేలంపాటలో భూముల ధరలు అత్యధికంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ ఫేజ్ 7 లోని 22 వ ప్లాట్ లో గజం ధర 2.98 లక్షలు పలకడం విశేషం ఈ కమర్షియల్ స్పేస్ లో 151.92 గజాల భూమి ఉండగా రూ 4.50 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇక 19 వ ప్లాట్ లో 2,88,000 ధర పలకగా ఇక 19 వ ప్లాట్ లో గజం 2,72,000 చొప్పున అమ్ముడుపోయాయి. 36 గజాల నుంచి 978 గజాల వరకు గురువారం యాక్షన్ జరిగింది. ఇప్పటివరకు జరిగిన భూముల ధరలలో ఈ మేర కోట్ల రూపాయలు పలికిన భూమి ఇదే మొదటిసారి అని విశ్లేషకులు చెబుతున్నారు.



## కొంపల్లి లో గన్ తో బెదిరించి కిరాణా షాపులో ఐదు లక్షల నగదు దోపిడి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 12 హైదరాబాద్ పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి లో గల కిరాణా షాపులో గుర్తు తెలియని వ్యక్తులు గన్ బెదిరించి ఐదు లక్షల నగదు దోపిడీ చేశారు. పెట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం కిరాణా షాప్ యజమాని షాప్ క్లోజ్ చేస్తుండగా అక్కడికి వచ్చిన వ్యక్తులు గన్ తో బెదిరించారని యజమాని తెలిపారు. ముందుగా రెక్కీ చేసిన తర్వాత దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడే ఉన్నటువంటి సీసీ ఫుటేజీలు పరిశీలించారు. పక్కా ప్లాన్ ప్రకారమే ఈ దోపిడీ జరిగిందని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పెట్ బషీరాబాద్ పోలీసులు మీడియాకు తెలిపారు

## నూతన విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం



జూన్ 12 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా పాఠశాలలో వేదపండితులు కార్తీక్ శర్మ చేతుల మీదుగా అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం పాఠశాల కరస్పాండ్ తౌర్ర విష్ణు మరియు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ మరియు సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి ఐలయ్య,ఉపాధ్యాయులు చెరుకు విష్ణు,యాసిన్,సుధాకర్,లలిత,మహేశ్వరి,సంతోష,సంధ్య,మాధవి,కృష్ణవేణి,గంగా,లక్ష్మ,ఉపేంద్ర,పరకాల నర్సయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## ముషీరాబాద్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలకు తాళం...





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ ముషీరాబాద్ లోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో వింత ఘటన వెలుగు చూసింది. స్కూల్ రీ ఓపెన్ చేద్దామని ప్రిన్సిపాల్ వాణిశ్రీ తన తోటి ఉపాధ్యాయులతో కలిసి గురుకులానికి వెళ్ళగా అక్కడ తాళం వేసి ఉండటం చూసి వారు ఓనర్ నీ తాళం తీయమని అడగగా తాను సాసే మీర తాళం తీయననీ గత 13 నెలలుగా బిల్లు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాణిశ్రీ మాట్లాడుతూ క్లాసులు ప్రారంభిద్దాం అని వస్తే గేటుకు తాళం వేశారు. ఓనర్ ను ఎంత రిక్వెస్ట్ చేసిన వినలేదు. దయచేసి అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని ఆమె అన్నారు. టీచర్లను రోడ్డుమీద నిలబెడితే పాఠాలు ఎలా చెప్పాలి అని ఆమె అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ఓనర్ కు బకాయి పడ్డ 13 నెలల బిల్లు చెల్లించి గురుకుల పాఠశాలను తిరిగి ఓపెన్ చేయించాలని పలువురు కాలనీవాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం



కేశంపేట, జూన్ 11 (మన సాక్షి గొంతుక):తెలంగాణ మారాథాన్ 5కే రన్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించిన మేకగూడ గ్రామానికి చెందిన యువ అథ్లెట్ పసుపుల రాయుడును కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె రాయుడుకు మెడల్, సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది ప్రతిభావంతులున్నారు. వారికి సరైన దిశానిర్దేశం, ప్రోత్సాహం లభిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ మెరవగలరు," అని పేర్కొన్నారు.రాయుడు లాంటి యువతను ఆదర్శంగా తీసుకుని మరెందరో యువకులు క్రీడారంగంలో ముందుకు రావాలన్నారు.'ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. రాయుడు లాంటి వారు యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు," అని శ్రవణ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాయుడుతో దిగిన ఫోటోలు యువతలో ఉత్తేజాన్ని నింపాయి. రాయుడు మరిన్ని పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారూ.

## ఎస్ ఆర్ నగర్ కానిస్టేబుల్ అనిత ఔదార్యం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 12 హైదరాబాద్ అమీర్ పేట్ మెట్రో స్టేషన్ వద్ద ఓ మతిస్థిమితం లేని మహిళ బుధవారం రాత్రి నగ్నంగా నడుచుకుంటూ వెళు తుందని స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సార్ నగర్ కానిస్టేబుల్ అనిత వచ్చి యువతితో మాట్లాడే ప్రయత్నం చేశారు. మతిస్థిమితం సరిగా లేదని తెలుసుకున్న కానిస్టేబుల్ అనిత పక్కనే ఉన్న లేడీస్ హాస్టల్ నుండి నైటీ తీసుకువచ్చేందుకు ప్రయత్నించగా మతిస్థిమితం లేని మహిళ అడ్డుకుంది. ముఖంపై రక్కీ కాళ్లతో తన్నింది. కానిస్టేబుల్ అనితను గాయపరిచింది. అయినా కూడా కానిస్టేబుల్ అనిత తన సహనం భరిస్తూ నైటీ తీసుకువచ్చి సదర్ మహిళల కు వేసింది. దీంతో అక్కడ ఉన్న స్థానికులు కానిస్టేబుల్ అనితను అభినందించారు. అనంతరం మతిస్థిమితం లేని మహిళను ఎర్రగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## 5 ఐదు సంవత్సరాల కిందట ఇంట్లో నుంచి వెళ్లిపోయిన రాజు..

### కుటుంబ సభ్యులకు అప్పగించిన జి విజయ్ కుమార్కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 12 హైదరాబాద్ కొందుర్గు మండలం చెక్కలోని గూడ గ్రామ శివారులో సుమారు నాలుగు ఐదు గంటల నుంచి రోడ్డుపక్కల ఉండడంతో గమనించి ఆ యువకుడు ఎవరని ఆరా తీసి అడగగా నాకు ఆకలిగా ఉంది మూడు రోజుల నుంచి తినలేదు అని చెప్పడంతో వారికి భోజనం సౌకర్యం కలిగించి తిన్న కొద్దిసేపటికి చౌదరిగుడ గ్రామం అని చెప్పడంతో జి విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇచ్చిన సమాచారంతో వారు వచ్చి మా నాన్న ఐదు సంవత్సరాల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు ఈరోజు మాకు దొరకడం చాలా సంతోషకరం అన్న గారు మాకు సమాచారం ఇచ్చినందుకు కుటుంబ సభ్యులు కేటీఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లడం జరిగింది.

## విమాన ప్రమాద సంఘటన కలిచివేసింది



అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డిషాద్ నగర్. జూన్ 12(మన సాక్షి గొంతుక )అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం తీవ్ర విషాదం సృష్టించింది. ఈ ఘటనపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, ఈ ఘోర ప్రమాదం తనను బాగా కలిచివేసిందని పేర్కొన్నారు.సిబ్బందితో సహా 242 మంది ప్రయాణికులతో ఉన్న ఈ విమానం, విమానాశ్రయ సమీపంలోని డాక్టర్ల హాస్టల్ మీద పడిపోయిందనీ, విమానంలో ఉన్నవారితో పాటు బిల్డింగ్‌లో ఉన్న వైద్యులు కూడా ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని అన్నారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఈ తరహా ప్రమాదాలు మరి జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. అంతేకాకుండా, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, శంకర్‌పల్లి మండల విద్యాధికారి అక్బర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ రీ ఓపెన్ రోజున డిప్యూటీ డైరెక్టర్, ఎంఈఓ, కమిషనర్ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణితో కలిసి నోటు పుస్తకాలు, యూనిఫాయూనిఫామ్ లను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందంతో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్, కమిషనర్, ఎంఈఓ మాట్లాడుతూ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను బోధించే టాలెంటెడ్ ఉపాధ్యాయులు ఉంటారన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులుకల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం ద్వారనే మంచి విద్య అందుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు తమ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ లను ఇవ్వరాదని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఉండాలని, అతివిశ్వాసం ఉండకూడదని సూచించారు. అతివిశ్వాసం పొరపాట్లకు దారితీస్తుందని గుర్తుచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకుసాగితే విజయం దగ్గరవుతుందని పేర్కొన్నారు. మంచిని అలవాటు చేసుకొంటే జీవితంలో ఎంతో ఉపయోగడపడుతుందని చెప్పారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అండగా భూభారతి

మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) గట్టుఇప్పలపల్లి లో భూభారతి కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ జోలం జంగమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, పాల్గొని వివిధ గ్రామాలలో భూ సమస్యలను డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ కుమార్ కి వివరించడం జరిగింది కొన్ని గ్రామాలలో నక్షరోడ్లు హద్దులు మార్చి రిజిస్ట్రేషన్లు చేసిన విధానాన్ని డిప్యూటీ తాసిల్దార్ కి వివరించడం జరిగింది వారిపై అధికారులు వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై మరియు చేసుకున్న వ్యక్తులపై చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది కొంతమంది అక్రమంగా భూకబ్జర్ చేసిన వ్యక్తులు మ్యాపు వేసి రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని డిప్యూటీ తాసిల్దార్ కి వివరించగా అతను ధరణిలో మ్యాపు వేసే పద్ధతి లేదు వీలు ఇలా చేసుకున్నారు అని వీరన్న పల్లి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని డిప్యూటీ తాసిల్దార్ తెలియజేయడం జరిగింది ఈ ఒక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ వెంకటయ్య లింగం గౌడ్ బేకరీ సాయి రెడ్డి కిషన్ వాల్మీకి మాధవరెడ్డి విన్నాళ్ల యాదయ్య వెన్నెల మహేష్ రాములు తదితరులు పాల్గొన్నారు



## విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం వెంకటయ్య గౌడ్

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పాఠశాల పున :ప్రారంభం అయిన వెంటనే ప్రభుత్వం నుంచి పాఠశాలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ముందుగానే రావడంతో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు దుస్తులు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

### బుక్స్, స్టేషనరీ అమ్మిన స్కూళ్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి:మానాజీపేట రమేష్ గౌడ్



హైదరాబాద్, జూన్ 11 మన సాక్షి గొంతుక)రాజేంద్రనగర్ మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుంటూ, హైకోర్టు స్టే పేరు చెప్పుకొని బుక్స్, స్టేషనరీ విక్రయాలతో కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల నుండి డబ్బులు దోచుకునే ఈ నైతికవ్యతిరేక కార్యకలాపాలను తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లామని, స్పందించిన అధికారులు ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్ లేదా స్టేషనరీ అమ్మకాలు చేపట్టకూడదని స్పష్టమైన గైడ్‌లైన్లు జారీ చేశారని రమేష్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని స్కూళ్లు గైడ్‌లైన్‌లను పట్టించుకోకుండా బుక్స్, నోట్‌బుక్స్ పేరుతో అమ్మకాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ మండలంలో ఉన్నటువంటి స్కూళ్లపై తక్షణమే ఎంఈఓ అధికారులు తనిఖీలు నిర్వహించి, ఎవరి వద్ద బుక్స్ లేదా స్టేషనరీ అమ్మకాల ఆధారాలు ఉన్నా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే స్కూల్‌నే సీజ్ చేయాలని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు యాదగిరి, రమేష్, అంజి పాల్గొన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం నందికొండ తెలంగాణ ఉద్యమకారుడు,పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తన్నీరు, సతీష్– శ్రీలత, కుమార్తెలు, జ్ఞాన ప్రసన్న – జ్ఞాన శ్రేష్ట, చిన్నారుల నూతన పట్టు వస్త్ర అలంకరణలో పాల్గొన్న చిన్నారులను ఆశీర్వదించిన నందికొండ మున్సిపాలిటీ, నాయకులు, మైలపల్లి రమణ, మంద కిషోర్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్ర గౌతంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

### ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, జూన్ 10 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్ర గౌతంను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు, రాష్ట్ర ఎస్సీ విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలపల్లి నరేందర్ మాట్లాడుతూ "బడుగు%–%బలహీన వర్గాల సంక్షేమానికి, హక్కుల సాధన కోసం రాజేంద్ర గౌతం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి మద్దతుగా ఉంటాం. దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి ఆయన నాయకత్వం దోహదపడుతుంది" అని తెలిపారు.



## నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంపెద్దవూర మండల కేంద్రము,రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు లిపర్వేదుల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి దుబ్బ రమేష్ – హేమలత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొని చిన్నారులు తేజశ్వి మరియు దిలీప్ కుమార్ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,పర్వేదుల తాజా మాజీ సర్పంచ్ దండా మనోహర్ రెడ్డి (మధుసూదన్ రెడ్డి),పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,పర్వేదుల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా వెంకటయ్య,ఎలిమినేటి కొండలు,వంగాల భాస్కర్ రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,పోలోజు రమేష్ చారి,మురళి,షేక్ అబ్దుల్ కరీం మరియు పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రాజును కలిసిన జలపల్లి నరేందర్

### తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడి శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, జూన్ 12(మన సాక్షి గొంతుక):అఖిల భారత కాంగ్రెస్ పార్టీ లో ఎస్సీ విభాగం, ఇతర వెనుకబడిన వర్గాలు, మైనారిటీల విభాగానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల రాజును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ సోమవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంలో జలపల్లి నరేందర్ మాట్లాడుతూ, "ఎస్సీ, ఇతర వెనుకబడిన వర్గాలు, మైనారిటీల హక్కుల కోసం కొప్పుల రాజు చేపట్టిన పోరాటం ప్రశంసనీయం. కాంగ్రెస్ బలోపేతానికి ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుంది. దేశవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గదర్శకత ప్రజలకు దారి చూపుతోంది" అని అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపొడు: గుర్రంపోడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గౌరవ జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలనుండి %ఎస్త్రఎజ% లకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సదుపాయాలు, నాణ్యమైన విద్యా, పౌష్టిక ఆహారం అందించుటలో సిబ్బంది అందరు బాధ్యత యుతంగా ఉండి,బాలికల విద్యాసాధికారత కు,ఉన్నత విద్యాభ్యాసానికి పాత్ర వహించాలని ఆదేశించారు.విద్యార్థులను బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భుజంతట్టి ప్రోత్సహించి, మిఠాయిలు పంచి పెట్టారు.%వీజూ౦శీ% మంజుల మేడం , మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,ఉప సర్పంచ్ లాలయ్య,పాఠశాల %౦శీ% విజయశ్రీ, సెక్రటరీ నాగరాజు గారు, రాజకీయ ప్రముఖులు,అధికారులు,పుర ప్రముఖులు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం13 జూన్2025




## నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం నందికొండ నాగార్జునసాగర్‌రెడ్డి ఫంక్షన్ హాల్ నాగార్జున సాగర్ నందు. పెద్దవూర మండలం, రామనగూడెం గ్రామ వాస్తవ్యులు. తన్నీరు సతీష్,శ్రీలత ల కుమార్తెలు, జ్ఞాన ప్రసన్న, జ్ఞాన శ్రేష్ట నూతన పట్టు వస్త్రాలంకరణ అలంకరణ మహోత్సవంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సాగర్ రెడ్డి వారితో పాటుప్యాక్స్ చైర్మన్ గుట్కా వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి , గాలి సైది రెడ్డి, రమావత్ రమేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఘనస్వాగతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేటవేసవికాలం సెలవులు ముగియడంతో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోరణాలు, రకరకాల పువ్వులతో పాఠశాలను అలంకరించారు. నూతనంగా చేరే విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెచ్ ఎం. వెంకట లక్ష్మీ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. పాఠశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా గ్రామస్థులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరగొని రాము, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, అంజూమ్, పాఠశాల చైర్మన్ లక్ష్మీ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ చైతన్య- నర్సింహులు, గాలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు ఓ గేదె మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే,బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు ఐలోని ఎల్లారెడ్డికి చెందిన గేదె అకస్మాత్తుగా పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ. 70 వేలు ఉంటుందని తెలిపారు. దింతో బాధిత రైతు బోరున విలపించాడు. బాధిత రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

## విమాన ప్రమాద దుర్ఘటన..




షాద్ నగర్ /మన సాక్షి గొంతుక గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీఆర్ఎస్ నేత, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లో నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు, సహా, వైద్య విద్యార్థులు మరణించడం పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన కుటుంబాలను ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మాజీ ఎమ్మెల్యే అంజయ్య మీడియా ద్వారా కీలక విజ్ఞప్తి చేశారు. తమ ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుందనీ ఈ ప్రమాదంలో 242 మంది ప్రయాణికులతో అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన 5 నిమిషాలకే నేలకూలిందన్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిందనీ ముఖ్యంగా అమహ్మదాబాద్‌లో బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై ఈ విమానం కూలిపోయిందనీ దీంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగిందనీ ఇది ఘోర దుర్ఘటన అని ఇలాంటి ఘటనలపై ఆయన అభివర్ణించారు.




## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 12. కొన్ని సంవత్సరాల నుండి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో తహసిల్దార్,మాటేడు గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య లు ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. మూడవ తేదీ నుండి మొదలుపెట్టిన రెవెన్యూ సదస్సులు 16 గ్రామాలలో భూ సమస్యలు ఉన్నవారి నుండి వినతులను స్వీకరించడం పూర్తయిందని మండలంలో మరో ఆరు గ్రామాలు మిగిలి ఉన్నాయని 13వ తేదీ అనగా నేడు పోలేపల్లి మడిపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని 14, 15వ తేదీలలో రెవెన్యూ సదస్సులు ఉండవని 17వ తేదీన నాంచారి వడూర్ వెలికట్ట గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సుల ద్వారా మండలంలో పూర్తి అవుతాయని అన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పుడు అందుబాటులో లేని ప్రజలు భూ సమస్యలు ఉన్నవారు గ్రామపంచాయతీలో గాని మండల తహసిల్దార్ కార్యాలయంలో గాని వినతులను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో రెవెన్యూ అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నూకపల్లి లో ఘనంగా బోనాలతో పండుగ

మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండలం లోని నూకపల్లి గ్రామం లో ఏరువాక పౌర్ణమి మరునాడు 12 జూన్ 2025 న గురువారం రోజున గ్రామస్తులు తమ గ్రామదేవతలైన పోచమ్మ ఆలయం , పెద్దమ్మ ఆలయం , మహాలక్ష్మీ ఆలయం , ఇందూరు పోచమ్మ ఆలయం , కొండ పోషమ్మ ఆలయం లకు బోనాలతో నైవేద్యం సమర్పించి ఊరు , వాడ , పిల్ల , జెల్లా , ఆవు , గేదె మంచి గా ఉండేలా చూడండి తల్లులు అంటూ , వాన దేవుడి కరుణ తో బాగా వర్షాలు కురుసి పాడి పంటలతో పొలాలు పచ్చగా పండి ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా ఆశీర్వదించండి అంటూ గ్రామా దేవత లకు మొక్కులు చెల్లించుకున్నారు .

## పత్తేపురం ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో సమగ్ర విచారణ చేయాలి...





మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 12. తొర్రూర్ మండలం పత్తేపురం గ్రామ ఇండ్ల మంజూరీ విషయంలో నిరుపేదలైన ఎస్సీ మాదిగ ల పైనే ఎందుకు...? ఇంత వివక్షత అని ఎస్సీ మాదిగ లకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం ఏంటని...? పత్తేపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి అనర్హులకు మంజూరు చేసిన కొందరి ఇండ్లను రద్దుచేసి ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని పత్తేపురం గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గూడెల్లి వెంకన్న, గ్రామ కాంగ్రెస్ యువజన నాయకుడు గూడేల్లి యాకయ్య లు డిమాండ్ చేశారు. గురువారం డీఎల్పిఓ, తొర్రూరు ఇన్చార్జి ఎంపీడీవో రావుల పుల్లారావు పత్తేపురం గ్రామానికి రాగా ఇండ్లు లేని నిరుపేదలు ఆందోళన చేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గూడేల్లి వెంకన్న, గూడెల్లి యాకయ్య లు మాట్లాడుతూ.. గ్రామంలో 21 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో బుధవారం రోజు నలుగురికి ముగ్గులు కూడా పోయడం జరిగిందని.... పత్తేపురం గ్రామ ఇండ్లులేని నిరుపేద ఎస్సీ మాదిగ లు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కారా...? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో ఎస్సీలపై ఎందుకు ఇంత వివక్షత అని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ఇప్పటికైనా పత్తేపురం గ్రామ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో సమగ్ర విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి సోమనరసమ్మ, ఆరెపు వెంకటమ్మ, గూడెల్లి దుర్గమ్మ, గూడెల్లి అశోక్, వెంకన్న తదితర ఇండ్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.



## హరిపిరాల గ్రామంలో బడిబాట కార్యక్రమం...

మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 12. తోరూర్ మండలంలోని హరిపిరాల గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో తల్లులు బాలింతలకు అవగాహన కల్పించిన అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్వాడి కి పంపించడం వల్ల అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం పిల్లలకు అందించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో ఏకాగ్రత పెంచడం వల్ల ముందు విద్యనభ్యసించడం సులభతరం అవుతుందని అన్నారు. గ్రామంలోని రెండు సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాల పిల్లలను ప్రతి ఒక్కరిని అంగన్వాడి సెంటర్ కు పంపించాలని అన్నారు. అదేవిధంగా సామాజిక కార్యకర్త తలారి అశోక్ పాల్గొని మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలందరూ చిన్నపిల్లలను అంగన్వాడీకి పంపించడంతో పాటు బడి ఈడు పిల్లలను ప్రైవేటు పాఠశాలలను తిరస్కరించి ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలని తలారి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గౌసియా, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవయ్య, అంగన్వాడీ టీచర్లు పద్మ, ఇందిర, సుజాత, మంజుల, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రోసీడింగ్ అందించిన ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి కి సన్మానం



ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతు క ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 12 -6-2025వనపర్తి జిల్లా, శ్రీరంగాపూర్ మండలం, కంబాలాపూర్ గ్రామంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో మా గ్రామస్తులైన మేకల శిరీష కు ఇందిరమ్మ ఇల్లు ప్రోసీడింగ్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మా గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ప్రజల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గారి అపారమైన కృషి ఈ కార్యక్రమంలో మరొకసారి వెల్లడైంది. పేద ప్రజల ఇళ్ల కలను నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే చేసిన సేవ అమోఘం. ఈ ఆనంద సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామస్తుల తరఫున మేకల నాగేష్ మేకల అశోక్ కలిసి ఎమ్మెల్యే %అబ%శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆశాభావం, నమ్మకాన్ని పెంపొందించారు. ఆయన నాయకత్వంలో మాకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందించబడి, గ్రామం మరింతగా పురోగమించాలని ఆకాంక్షిస్తున్నాము.

## విమాన ప్రమాద ఘటన చాలా మనోవేదనకు గురిచేసింది...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 12 హైదరాబాద్ అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయవిదారకమైనది. ఈ దుర్ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం తీరని విషాదకరం. ఈ విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూలిపోవడం ఈ దుర్ఘటనలో విద్యార్థుల ప్రాణాలు పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షులు చందు క్యాసగల్ల అన్నారు. హృదయవిధారకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నాను వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. అని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ అధ్యక్షులు చందు క్యాసగల్ల అన్నారు.

## తండాలో పల్లెబాట కార్యక్రమం...

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ..



తొర్రూరు మండలం పెద్ద దుబ్బ తండా గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తండా ప్రజలతో ముఖాముఖీ భేటీ నిర్వహించి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు..తండాలో రోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్య, ఆరోగ్య సేవలు వంటి అంశాలపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోంది. ప్రజల సహకారంతో ఇవి మరింత వేగంగా అమలవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు , తోరూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,చెవిటి సుధాకర్, చిత్తలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.